7

# పాటలు పాడుటతో ఆరాధన

దేవుని ఆరాధించుటలో పాటలు పాడడం క్రైస్తవుల మహానందంలో ఒకటి. యేసును ఆయన అపొస్తలులును ఒక కీర్తన పాడిరి (గ్రీకు.: *humneo;* మత్తయి 26:30; మార్కు 14:26), పౌలు, సీలలవలె (అపొస్తలుల కార్యములు 16:25). పరలోకంలో ఉన్నవారు కూడ పాటలు పాడుతున్నట్టు చిత్రీకరింపబడ్డారు గ్రీకు.: *ado;* ప్రకటన 5:9; 14:3; 15:3).[1]

ఎఫెసీయులకు 5:19, కొలొస్సయులకు 3:16, మరియు యాకోబు 5:13లో క్రైస్తవులు పాడేలా ప్రోత్సహించబడ్డారు. మనం పాడటంలో ఒకనితో ఒకడు మాట్లాడుకోవటం మన హృదయాల్లో గానం చేయడం చేర్చబడినట్టు ఈ వచనాలు తెలుపుతున్నాయ్. ఒకనికొకడు ఉపదేశించడం, బుద్ధి చెప్పడం కొరకు క్రీస్తు వాక్యాన్ని మనము పాడవలసినవారమైయున్నాం. మనం పాడటంలో, ప్రభువు వారికి కృతజ్ఞతలు తెల్పుకోవటం, మన సంతోషాన్ని బయలుపరచటం మన స్తుతిని వ్యక్తపరచటం అయ్యుంటుంది.

క్రైస్తవ కార్యకలాపాలన్నిటిలో ఏకమైన స్వరాలతో స్థానిక సంఘం యావత్తు పాల్గొనేది పాటలు పాడడంలోనే. పాటలు పాడడంవలె ఆరాధనా అనుభవాన్ని అధికం చేసి, ప్రతి ఒక్కరిని పాల్గొనేలా చేసే ఏ యితర క్రైస్తవ కార్యం లేదు. స్వరాలను గానం చేయటానికి మల్చి పాటయందు దేవుని స్తుతించటంవలన వాటితోపాటు ఆత్మలను మల్చి క్రైస్తవ ఆరాధనా క్షణాలను బహు ఆనంద దాయకముగాను భక్తితో ఉన్నతి పొందేదిగాను చేయగలదు.

మనం పాటలు పాడటంలో అనేక చర్చనీయాంశాలను చేర్చవచ్చు:

- హెచ్చరించుట
- ఆశ, నిరీక్షణ, పరలోకము
- ఆదరణ, ఓదార్పు
- ఆధారపడుట, మార్గం చూపుట, నమ్మకము, కటాక్షము
- భక్తి, సమర్పణ, మరియు అర్పించుకొనుట
- ప్రోత్సాహము, ఆహ్వానము
- నమ్మకత్వము
- సువార్త పనులు, ఆత్మల రక్షణ, మరియు సేవ
- సమాధానము, సంతృప్తి
- స్తుతి, దేవుని ఆరాధన

- యాచన, విన్నపము, దరఖాస్తు, సహాయంపై విజ్ఞాపనలు
- ఉపదేశము
- కృతజ్ఞత చెల్లించుట, ఆనందించుట
- కర్తవ్యం, విశ్వాసము, అభయము, ధైర్యం

మన హృదయములోనుండి పాడాలి (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). ఇది ఒంటరిగానున్న వ్యక్తివలన, యింకొకనితో ఉన్న ఒక చిన్న గుంపులో, లేక సమాజమంతా ఏకముగా కూడిన ఆరాధనలో జరుగవచ్చు.

పాటలు పాడడం పలు రకాలైన మేళ్లను దయచేస్తుంది. దేవునితోను యితరులతోను సన్నిహిత బాంధవ్యము పెంచటానికి యిది సహాయం చేయగలదు. వ్యక్తిగత సమస్యలను తగ్గించి ఆత్మ సంబంధమైన ఉత్తేజమును ప్రసాదించి క్రైస్తవ జీవితానికి పాటలు పాడటం ప్రోత్సాహాన్ని యివ్వగలదు. క్రైస్తవ పాటలలోని రమ్యమైన మాటలు దేవుని మార్గాలను గూర్చి ఉపదేశింపగలవు, మన ఆత్మలను, యితరుల ఆత్మలను కూడ ఉత్తేజపరచగలవు. మన పట్లగాని లేక యితరులపట్ల గాని దయలేని భావాలను పాటలు పాడటం తుడిచివేయగలదు. ఆరాధనకు గాని, లేక దైనిక, మానసిక స్థితిని గాని అది సరియైన పంథాలో నిలుపగలదు.

పాటలు పాడటంలో ఎక్కువ ఉంచి దానిలోనుండి అత్యధికంగా తీసికోవాలనుకుంటే దేవునితో మనం సంభాషిస్తున్నాం అని తెలివి కలిగియుండాలి. ఆయన ఉన్నాడనే వాస్తవంపైన మన దృష్టి నిలిపి పాటకు సంబంధంలేని ఆలోచనలను మనం తెలివితో తీసివేయాలి. మనం పాడుతుండగా మనం దేవుని సముఖంలో ఉన్నామనే భావాన్ని ఆలోచన చేయాలి మరియు ప్రభువుతో మనకున్న సంబంధం ఏలాటిదో ఆలోచన చేయాలి. దేవుని గొప్పతనానికి పోల్చి మన అయోగ్యతను గుర్తించాలి. దేవునినుండి పొందిన సహాయాలు మేళ్లు ధ్యానించుతూ ఆయన మంచితనాన్ని, దయను ఆయనమీద మనం ఆధారపడినదాన్ని గుర్తించేలా మనకు సహాయం చేస్తుంది.

దేవునిపట్ల భయభక్తుల స్వభావాన్ని మనం పెంచుకొనవలసియుండుట మాత్రమే కాకుండ మన చుట్టునున్నవారితో ఆత్మలో సన్నిహితత్వాన్ని పెంపారజేసికోవాలి. మనం పాడుతుండగా ఒకరికొకరు యిచ్చుకొనే ఉపదేశాన్ని, హెచ్చరికను మనం ఎరిగేలా యిది చేస్తుంది. సహాయపడే ఒక అలవాటు ఏమంటే దానిలో వ్యక్తపరచబడే సందేశాన్ని గ్రహించడానికి ఆ పాటలోని మాటలను చదవాలి. ఆ పాట మనకును, మన చుట్టునున్న వారికిని ఏలాగు మేలు చేస్తుందో మనం ఆలోచించాలి. పాట యొక్క మాటలు సందర్భానికి తగినవైనట్టుండాలి.

మనం బహిరంగ కూడికలోనున్నా, ఆరాధన అనేది మన వ్యక్తిగత విషయం. ఇతరులు మనకొరకు ఆరాధించలేరు. ఆత్మ సంబంధంగా మనం అందులో లీనమైనప్పుడే మనం ఆరాధిస్తున్నామని గుర్తెరగాలి.

## పాటలు నడిపించేవాడు

"సమస్తము క్రమముగాను, మర్యాదగాను" జరుగవలెననే ఆదేశములో పాటలు నడిపించేవాని పాత్ర గుప్తమైయుంది (1 కొరింథీయులకు 14:40). ఎవరో ఒకరు మాటలతోను, శృతితోను, లయతోను పాటనారంభించాలి. ఎవరు దీన్ని చేయాలి, అతడెక్కడుండాలి, అతడెలా పాటలను ఎన్నుకోవాలి, పాడవలసిన పాటలను యితరులకు అతడెలా తెలుపాలి అనే విషయాలు చెప్పబడలేదు. ఈ విషయాలను గూర్చి దేవుడు ఏ విధమైన కోర్కెలను వ్యక్తపరచలేదు. పెద్దలు (లేక పెద్దలు లేని స్థానిక సంఘ సభ్యులు) వారి యిష్టము చొప్పున దీన్ని ఏర్పాటు చేసికోవచ్చు.

ఆయా విధాలుగా పాటలు నడిపించేవాడు పాటలు పాడటాన్ని హెచ్చు స్థాయికి కొనిపోవచ్చు. కేవలం కొద్దిమంది మాత్రమే పాడగలిగే కష్టమైన పాటలు విడిచిపెట్టి తాను ఎన్నుకొన్న పాటలు స్థానిక సంఘం అంతటికి వచ్చేవైయున్నట్టు శ్రద్ధ చూపాలి. అదే సమయంలో, అతడు ఎన్నుకొన్న పాటలలో మార్పులు చేస్తుండాలి. అంటే గత కూడికలో పాడిన పాటలు ఆపి ప్రతి ఆరాధన సమయంలో క్రొత్త పాటలు ఏరుకుంటూ ఉండాలి. రాని కొత్త పాటలు తర్ఫీదు సమయంలో అలవాటు చేసికోవచ్చు.

పాటలు ఎన్నిక చేసికొనేవారు దూరదృష్టినే ఉపయోగించాలి. సమయానికి తగిన పాటలు ఎన్నుకోటంలో అతడు బాధ్యత వహించాలి. చర్చనీయాంశానికి సంబంధించి పాటను ఎన్నుకోవాలి. ఒకవేళ ప్రసంగంతో కూడ అది సరిపోయినట్టు చూడవచ్చు.

ఆరాధన సమయంలో పాట నడిపించేవారు పాటలో ఆరాధించడానికి స్థానిక సంఘానికి పిలుపునిస్తుంది. ప్రతి పాటను పరిచయం చేయుటవలన ఆరాధించడానికి ఆరాధకులకు సరియైన మానసిక స్థితి ఉండేలా అతడు సహాయం చేయవచ్చు. అర్థవంతమైన మాటలకు వారి దృష్టిని పిలుస్తూ పద్య భావంలోనున్న ఆలోచనలు వివరిస్తూ ఈ పని చేయవచ్చు. కొన్ని ఆలోచనలు గ్రహించడానికి సులభంగా లేకపోవచ్చు. పాట యొక్క భావ స్థితిని అనుసరించి ధ్వని పరిమాణము ఉండాలి. ఆరాధననుండి ప్రక్కకులాగే తమాషాలు లేక యితర మాటలను దూరం చేయాలి.

ఇతడు నడిపించేవాడని ప్రదర్శనం యిచ్చేవాడు కాదని గుర్తు చేసికొని, ఆడంబరం కాని విధంలో పాటలు నడిపించాలి. వినబడేలాగున అతడు పెద్దగా పాడాలి, అంతేగాని తనవైపు దృష్టిని ఆకర్షించుకోవటం కాదు. అతని ఉద్దేశము ఆరాధనలో స్థానిక సంఘాన్ని నడిపించుచు, దేవుని ఘనపర్చడమే గాని, తన్ను ఘనపర్చుకోవడం కాదు.

## స్థానిక సంఘం

పాటలు పాడుట అర్థవంతంగాను ఉత్తేజకరంగాను చేయటానికి స్థానిక సంఘము పలు కార్యములు చేయగలదు. సాధ్యమైనప్పుడు పాటల పుస్తకం లేకుండగనే పాడుటవలన ఆరాధన ఉత్తేజకరంగా ఉంటుంది. పాటల పుస్తకములోని పాటలు యింటి వద్ద పాడుకొనుటవలన మనం పాటలు నేర్చుకోవచ్చు.

పాట యొక్క మాటలను ఆరాధకులు హృదయములోనుండి వ్యక్తపర్చుతుంటారు. దేవుని మీదను, స్థానిక సంఘంలోను యితరుల యొక్క అవసరతలు మీదను మనం దృష్టి కేంద్రీకరించాం.

పాటలు నడిపించేవాని కనిపెట్టడం వల్ల స్థానిక సంఘమంతయు ఒకేవిధంగా పాడగలుగుతుంది. ప్రతి సభ్యుడును తన స్వరాన్ని వినిపించుకోవాలని తన చుట్టువారికంటే బిగ్గరగా గళం ఎత్తుటకంటె యితరుల స్వరంతో మేళవించి పాడటానికి చూడాలి. యితరులకు సమీపంగా కూర్చోవడంవలన స్వరాలను, హృదయాలను మేళవించే అవకాశం హెచ్చుగా ఉంటుంది.

ఆరాధనలో పాటలు పాడటానికి వివేకముగల ప్రయాస అవసరము. మనం పాడుతున్నామనే వాస్తవానికి ఆరాధిస్తున్నామని అర్థం కాదు. మాటలయందు దృష్టి నిలిపి ప్రభువునకు హృదయములో గానము చేసినప్పుడు మాత్రమే పాటలు పాడుటయందు మనము ఆరాధించువారమైయుంటాం.

## గాత్ర సంగీతం

పాత నిబంధన ఆరాధనలో ఆయా సంగీత వాయిద్యములు ఉపయోగించినప్పటికిని, ఆరంభంనుండి క్రైస్తవులు యాంత్రిక పరికరాలు లేకుండగానే గాత్రముతో పాడేవారు. “A cappella” “అంటే వాయిద్యములు వెంట రాకుండ అని అర్థం. [Ital.: *a*, in the manner of + *cappella,* chapel, choir].”[2]

> వెంటాడని స్వరాలకొరకు సంఘ సంగీతము వ్రాయబడినప్పుడు ... పదహారవ శతాబ్దంతో చేర్చి ఆ కాలంవరకు అది సూచిస్తుంది. అందువలన నేటి దినాల్లో తరచుగా ఉపయోగించే పాఠకుల మేళముకు సంబంధించిన సంగీతానికి “ఒంటరిగా” అనేది పర్యాయపదం.[3]

ఆది సంఘం కేవలం గాత్ర సంగీతాన్ని అభ్యాసం చేసినందున “a cappella” అనే ఉక్తియే పెంపొందింపబడింది.

క్రొత్త నిబంధన కాలంలో *psalmos*లో గాని లేక *psallo* అనే క్రియా మూలంలో గాని వాయిద్యాలు వెంట రావడమనేది స్వాభావికమైనది కాదు. ప్రామాణికమైన గ్రీకులో *psallo* అంటే మీటుట, టంకార ధ్వని చేయు లేక కంపించునట్లు చేయు, విల్లు నారితో చేయునట్లు లేక వీణెను మీటునట్లు. కొయినే గ్రీకు, క్రొత్త నిబంధన కాలంలోని సామాన్య జనుల గ్రీకుకు, ప్రామాణిక గ్రీకుకు వ్యత్యాసముంది. *Psallo* అనేదాని వికాసంలో, పాడుటయందు గాత్రపు ముడతలను కంపింపజేయడాన్ని లేక పాడడంతో హృదయాన్ని రేపడాన్ని సూచింప వచ్చింది. “మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు” అంటూ పౌలు రెండవ భావాన్ని ఉపయోగించాడు (ఎఫెసీయులకు 5:19). నిఘంటువు యొక్క ఇటీవలి ప్రచురణ[4] *psallo* యొక్క నిర్వచనంలో వాయిద్య సంగీతాన్ని చేర్చి, గౌరవింపబడే పండితులతో భిన్నాభిప్రాయం కలిగియుండి, దానికదే ఖండించు కొంటుంది కూడా.

క్రైస్తవ పాటలు పాడడంలో, "కీర్తనలు, సంగీతములు (స్తుతి గీతాలు) ఆత్మ సంబంధమైన పాటలు" చేర్చబడాలి (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). ఈ మూడు పదాల మధ్య వ్యత్యాసము తేలికగా గీయవచ్చు. అవి పాటల రూపాలు కావచ్చు. "కీర్తనలు" అంటే పాత నిబంధన కీర్తనలు లేక వాయిద్యాలను వెంటాడు పాటలని కొందరు అన్నారు. కీర్తనలలోని మనోహరమైన తలంపులు క్రైస్తవులు తమ పాటలలో చేర్చుకొనినను కొలొస్సయులకు 3:16లోని ఆదేశం ఏమంటే, "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి." కీర్తనలలో క్రీస్తు మాటలు కనిపించవు.

## కేవలం గాత్ర సంగీతానికే అధికారం

ఆరాధనలో పాటలు పాడడానికి క్రొత్త నిబంధన అధికారమిస్తుంది. పాడడంతో సంగీత వాయిద్యాలను చేర్చడం అధికారం పొందని కార్యాన్ని కలపడమైయుంటుంది. వాయిద్యములతో పాడమని గాని, లేక ఆరాధనలో వాయిద్యాలను వాయించుమని గాని క్రైస్తవులను ఆదేశించిన క్రొత్త నిబంధన లేఖన భాగం ఒక్కటైనా లేదు.

సంగీతంలో ప్రత్యేకించి "పాటలు పాడుటయే" క్రైస్తవులకు సూచింపబడింది (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). ఏ యితర రకమైన సంగీతం ఏరి తీసికోబడలేదనే వాస్తవం మనలను పాటలు పాడడానికి పరిమితి చేస్తుంది. వాయిద్య సంగీతాన్ని కలపడానికి మనకెట్టి అధికారమును లేదు.

మనం ఉపయోగించవలసిన సంగీతాన్ని యేసు కోరుకున్నారు, గనుక మనం ఆ కోరికకు పరిమితి చేయబడ్డాం.[5] పాటలు పాడడంలోని విధానానికి సంబంధించి ఆయన కోరుకోలేదు. ఆయా రాగాలు వాడుకొనడానికి మనకు స్వాతంత్ర్యము ఉంది. శృతులలో ఉన్న మార్పు "పాటలు పాడుటకు" అనే ఆజ్ఞకు మనం కలిపినట్టు కాదు, అది క్రీస్తువారి అధికారాన్ని ఉల్లంఘించినట్టు కాదు; ఎందుకంటే ఆయన ఈ పరిధుల్లో ఏలాటి కోర్కెను కోరలేదు.

క్రీస్తువారి ఏ ఉపదేశాన్ని బట్టియైనా ఆరాధనలోనికి సంగీత వాయిద్యాలను ప్రవేశపెట్ట వల్లపడదు. అవి కేవలం మానవ పారంపర్యాన్ని బట్టియే ప్రవేశపెట్టబడగలవు. మానవ పారంపర్యాలు దేవుని ఆరాధించడంలో పనికిమాలినవైయుంటాయి, అవి నిరాకరించ బడాలి (మార్కు 7:7–13; కొలొస్సయులకు 2:8; తీతు 1:14).

## ధర్మశాస్త్రం క్రింద ఆరాధనలో వాయిద్యాల సంగతి ఏమి?

దేవాలయపు ఆరాధనలో వాయిద్యాలు ఉపయోగించబడ్డాయి. ధర్మశాస్త్రానికి ముందు ధర్మశాస్త్రం క్రింద దేవుడు వాటిని అంగీకరించినట్టయితే, యిప్పుడు ఆయన వాటిని అంగీకరించాలని కొందరు వాదించారు. ఇది చెల్లదు. క్రైస్తవ యుగానికి ముందు దేవుడు పలు రకాలైన ఆచారాలను అంగీకరించాడు: ఆరాధన యెరూషలేముకు పరిమితి చేయబడింది, అధికమైన భార్యలు, ఆరాధనలో జంతు బలులు, తప్పనిసరియైన దశమ భాగం, యూదుల పండుగలు, ధూపం వేయడం ఉదాహరణలైయున్నాయి. క్రొత్త నిబంధన ప్రవేశించుటతో, పాత ఆజ్ఞలు, విధులు, ఆచారాలు ప్రక్కన పెట్టబడ్డాయి (గలతీయులకు

3:24, 25; ఎఫెసీయులకు 2:14, 15; హెబ్రీయులకు 7:19; 10:9).

ధర్మశాస్త్రం దాని క్రిందనుండినవారిని తీర్పు తీర్చడానికి ఉపయోగింపబడింది (రోమా 2:12). ఈ యుగంలో మనం ధర్మశాస్త్రం క్రింద లేం (రోమా 6:14, 15), గనుక మనం ధర్మశాస్త్రంచే తీర్పు తీర్చబడం. మనం క్రీస్తువారి మాటచే తీర్పు తీర్చబడతాం (యోహాను 12:48). ఈ హేతువును బట్టి, అంగీకారమైన ఆరాధనను తీర్మానించడంలో క్రైస్తవులు పాత నిబంధనను అనుసరింపరు. దేవుని ఆరాధించడంలో మనం ఏమి ఉపయోగించవలెనో నేర్చుకొనడానికి మనం క్రొత్త నిబంధనను పఠించాలి. సంగీత వాయిద్యములు ఆరాధనలో భాగంగా ఆజ్ఞాపింపబడనందున, మన ఆరాధనలో వాటిని ఉపయోగింపకూడదు.

**పరలోకాన్ని గూర్చి మాట్లాడడంలో, ప్రకటనలోని వాయిద్యాలను గూర్చి ఏమి?**

ప్రకటన గ్రంథంలో ప్రస్తావించబడిన వీణెలు (5:8; 14:2, 3; 15:2) సంఘంలో వాయిద్యాలను న్యాయమని రుజువు చేస్తాయా? యోహాను తిలకించింది క్రైస్తవ ఆచరణలు కాదు, కాని వేరొక దానికి ప్రాతినిధ్యమిచ్చే గురుతులైయున్నాయి. అతడు పరలోకంలో గొఱ్ఱెపిల్లను (5:6); గుఱ్ఱములను (6:2–8); తెల్లని వస్త్రములను, కర్జూరపు మట్టలను (7:9); మేఘమును, వరదగూడును (10:1); ఉరుమును (10:3); సూర్యుడు, చంద్రుడు, మరియు పండ్రెండు నక్షత్రాలను (12:1); సీయోను పర్వతాన్ని (14:1); యింకను అనేక ప్రతిబింబములను చూచాడు. ఇవి గురుతులు మాత్రమే, వాటిని అక్షరార్థంగా తీసికొన వీలులేదు.

యూదుల ఆరాధనా గురుతులను యోహాను వినియోగించాడు, వాటిలో ఏదియు క్రైస్తవ ఆరాధనలో భాగమైయుండదు: ధూపద్రవ్యములతో నిండిన సువర్ణ పాత్రలు (5:8), బలిపీఠము (6:9), దేవాలయము (7:15; 15:8), సువర్ణ ధూపార్తి (8:3, 4), సువర్ణ బలిపీఠము (8:3, 5; 9:13), ధూపపు పొగ (8:4), బలిపీఠము మీద అగ్ని (8:5), నాలుగు బలిపీఠపు కొమ్ములు (9:13), నిబంధన మందసము (11:19), సీయోను పర్వతమునొద్ద కూడిక (14:1), వీణెలవలె యివి పాత నిబంధన ఆరాధనతో సంబంధం కలిగియున్నాయి, క్రైస్తవ ఆరాధనను కాదు.

పరలోకంలో ప్రతిదీ ఆత్మసంబంధమైనది, నిత్యమైనది; ఏదియు భౌతికమైనది, తాత్కాలికమైనది కాదు (2 కొరింథీయులకు 4:18). ప్రకటనలోని దేవుని వీణెలు (15:2) భౌతికమైన వీణెలు కాదు. ఈ మూడు లేఖన భాగాల్లో దేవుని ఆరాధనయందు వీణెలు వాయించినట్లు ఏదియు రుజువు చేయదు (5:8; 14:2, 3; 15:2). యోహాను గుర్తించిన ఒకే సంగీతము పాటలు పాడటం ఆ ధ్వనులను అతడు విస్తార జలములకు, ఉరుములకు, వీణెలు వాయించుచున్న వైణికులకు పోల్చాడు (14:2); అయితే జలములు గాని, ఉరుములు గాని, వీణెలు గాని అక్కడ లేవు. ఇతర యూదా మతారాధనాచారములు మనం ఉపయోగించేలా ఎలా అధికారం యివ్వబడలేదో ఆలాగే వీణెల ప్రస్తావన వాయిద్యముల ఉపయోగానికి మనకు అధికారం లేదు.

**వాయిద్య సంగీతాన్ని చేర్చడానికి క్రైస్తవ స్వాతంత్ర్యము మనకుందా?**

క్రీస్తునందు మనకున్న స్వాతంత్ర్యము ఆరాధనలో వాయిద్య సంగీతాన్ని చేర్చే స్వాతంత్ర్యాన్ని మనకిస్తుందా? దేవుడు కోరుకున్నవాటికి చేర్చటానికి క్రైస్తవ స్వాతంత్ర్యం అనుమతిస్తుందని ఊహించటం – 1 కొరింథీయులకు 10:23లో క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని గూర్చి పౌలు చేసిన వాదనలను అపార్థం చేసికొనుటే ఔతుంది. ఆ భాగంలో, 10:18–33, పౌలు చేయదగినవాటిని గూర్చియే చెప్పుతున్నాడు గాని చేయదగనివాటిని గూర్చి కాదు. అతని పాయింటు ఏమిటంటే, కొన్ని పరిస్థితులలో చేయదగిన ప్రతిదీ చేయటంలో మనం జ్ఞానంగా మసలుకోకపోవచ్చు. మనం ఎవరితో కలిసి ఉంటున్నామో వారికి ఏది మేలైనదో మనం ఆలోచించాలి (10:24).

ఇతరులను వ్యతిరేకంగా తాకేది అయ్యుంటే చేయదగిన ప్రతిదీ మనం చేయటం అజ్ఞానమైయుంటుంది (1 కొరింథీయులకు 10:31, 32). ప్రభువైన యేసు బోధించిన సంగతులను మనం చేయకూడదని పౌలు వాదించుట లేదు. కాని, మనం ఏమి చేయటానికి అనుమతింపబడిందో దాన్ని చేయటంవల్ల యితరులకు మనం అంతరాయం కలిగించినట్లయితే దాన్ని చేయటం మానుకోవాలని అతడు ఉపదేశిస్తున్నాడు.

## సంగ్రహం

పాటలు పాడటం మహా గొప్ప ఆరాధన అనుభవం ప్రసాదించగలదు. పాటలు పాడటంలో మనం దేవుని స్తుతించగలం. ఉత్తేజపరచి యితరులకు ఉపదేశించగలం, మన సొంత ఆత్మలకు క్షేమాభివృద్ధి కలిగించుకొనగలం. పాటల ద్వారా క్రైస్తవ జీవితం యొక్క బహు ముఖాలను మనం పంచుకోగలం. స్తుతికి, ఆరాధనకు దేవుడు కేంద్రమై యుండాలి.

క్రీస్తు దేన్ని ఆదేశించారో అదే మన ఆరాధన ఆచరణలలో చేర్చవలసినవారమై యున్నాం. పాటలు పాడుట మాత్రమే క్రైస్తవులకు ఆజ్ఞాపింపబడిన సంగీతమై ఉన్నందున వాయిద్య సంగీతమును గాని లేక నరులనుండి గలిగిన ఏ యితర ఆచరణలు గాని మనం ప్రవేశపెట్టకూడదు. ఆయన దేనికి అధికారమిచ్చాడో దాన్ని మనము ఆచరించిన యెడల మన ఆరాధన దేవుని ఆనందింపజేస్తుంది.

---

సూచనలు

[1]"పాట" అని క్రొత్త నిబంధనలో తర్జుమా చేయబడిన గ్రీకు పదం *ado* (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16; ప్రకటన 5:9; 14:3; 15:3), *Humneo* (మత్తయి 26:30; మార్కు 14:26; అపొస్తలుల కార్యములు 16:25; హెబ్రీయులకు 2:12), మరియు *sallo* (రోమా 15:9; 1 కొరింథీయులకు 14:15; ఎఫెసీయులకు 5:19 ["హృదయములో పాడుచు"]; యాకోబు 5:13). [2]*American Heritage Dictionary,* 3d ed. (2001), s.v. "a cappella." [3]*The Oxford English Dictionary,* 2d ed. (1989), s.v. "a cappella." [4]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 1096. [5]"నేటి ఆరాధనా అలవాట్లకు అధికారం" అనే పాఠమును చూడు.